క్లుప్తంగా

బాధితులకు అండగా ఉంటాం



నిజామాబాద్‌రూరల్: భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన బాధితులకు అండగా ఉంటామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి అన్నారు. మండలంలోని ఖానాపూర్‌లో వర్షాలకు కూలిన ఇళ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఖానాపూర్, భాగ్యనగర్, విఠలేశ్వర్‌నగర్లో రోడ్లను, కాలూర్–ఖానాపూర్ వంతెనను పరిశీలించారు. ప్రజల సమస్యలను కలెక్టర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నాయకులు పద్మారెడ్డి, ఆనంద్, పెద్దబ్బు మహేష్, అన్వేష్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, అధిష్, సంపత్, రాజు, సంతోష్, రవికిరణ్, సాగర్, హరీష్ పాల్గొన్నారు.

చెరువు గండి పూడ్చివేత



మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ తండాలోగల నల్లకుంట చెరువుకు నాలుగు చోట్ల గండ్లు పడటంతో అప్రమత్తమైన ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం మరమ్మతులు చేపట్టారు. వర్షాలకు కట్ట పూర్తిగా తడిసి మెత్తబడటంతో బుంగలు పడ్డాయని, బుంగలు పూడ్చటంతోపాటు కట్టను బలోపేతం చేసినట్లు ఏఈ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి పండుగ



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో గురువారం మహాలక్ష్మీ పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు గంగు బాలయ్య, దీకొండ హరిత, శ్రీనివాస్, రమేష్, విజయ్ ఉన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: అక్రమంగా గోసంగి కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకొని లబ్ధి పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా గోసంగి సంఘం ప్రతినిధులు బుచ్చన్న, గంధం రాజేష్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు మాట్లాడారు. ఈ విషయమై ఇదివరకే కలెక్టర్‌కు విన్నవించామని, కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. సుంకర్‌పల్లి సాయన్న, సాయిచరణ్, మోహన్, భాస్కర్, ధర్మపురి, బాలయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

న్యాయం చేయండి

నిజామాబాద్‌అర్బన్: అగ్రికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థిని రక్షిత మృతి ఘటనలో నిందితులను గుర్తించి, శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ధర్మసమాజ్ పార్టీ నేతలు కోరారు. ఈమేరకు వారుగురువారం కలెక్టర్‌ను కలిసి, వినతిపత్రం అందజేశారు. మహిపాల్, సుభాష్, కై లాష్, ఉమేష్, గంగాధర్, ఆత్మగౌరవ్, రాజేష్ ఉన్నారు.

కాంగ్రెస్ నేతలకు సన్మానం



ఖలీల్‌వాడి: నగరంలోని కలెక్టరేట్‌లో స్టేడియం కోసం పోరాటం చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతీమ్‌లను గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సలహాదారు షబ్బీర్‌అలీ సన్మానించారు. గురువారం పాత కలెక్టరేట్‌లో సింథటిక్ ట్రాక్‌తోపాటు స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో షబ్బీర్‌అలీ కలెక్టరేట్‌ను పరిశీలించారు. స్టేడియంను నగర ప్రజలకు, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హిస్టరీ పొలిటికల్ సైన్స్, బీబీఏ ఇంగ్లీష్ సబ్జెక్టులకు ఈనెల 9లోపు దరఖాస్తు చేసుకోవాలని, 10న కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. అలాగే డిచ్‌పల్లి కళాశాలలో కామర్స్ బోధనకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.





నగరంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, కాంగ్రెస్ నాయకులు.. స్నేహా సొసైటీలో.. పద్మశాలి పాఠశాలలో..

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

సాక్షినెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో ఉన్న విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులను వివిధ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు సన్మానించారు. అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. నగరంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సన్మానించారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. నగరంలోని స్నేహా సొసైటీలో ఉపాధ్యాయులను సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి ఉపాధ్యాయులకు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. పిల్లలకు చాక్లెట్లు అందజేశారు. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 21 మంది ఉపాధ్యాయులను మండల అధికారులు సన్మానించారు.



నగరంలోని బీజేపీ కార్యాలయంలో సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ నేతలు




బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, టీచర్లు .. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో..



డిచ్‌పల్లి మండలంలో..



సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో



నలంద స్కూల్‌లో..





నగరంలోని శబ్దతరంగిణి కార్యాలయంలో.. నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో.. తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో..

నగరంలో గణేశ్ విగ్రహాల కొనుగోళ్ల సందడి




క్రేన్ సాయంతో గణేశ్ విగ్రహాన్ని తరలిస్తున్న యువకులు.. నగరంలో విక్రయాలకు సిద్ధంగా ఉన్న వివిధ రకాల వినాయక విగ్రహాలు

- విక్రయ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వివిధ రకాల గణనాథుల ప్రతిమలు
- ప్రత్యేక వాహనాల్లో వినాయకులను తరలిస్తున్న మండపాల నిర్వాహకులు

నిజామాబాద్ రూరల్: నగరంలో గణేశ్ విగ్రహాల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. వినాయక చవితి పర్వదినం సమీపిస్తుండటంతో నగరంలో గురువారం ఎక్కడ చూసినా వినాయక విగ్రహాల తరలింపులతో సందడిగా మారింది. నగరంతోపాటు గ్రామాల్లోని మండపాల నిర్వాహకులు గణపతి విగ్రహాల కొనుగోళ్లలో బిజీగా మారారు. ఈనేపథ్యంలో నగరంలోని పెద్దబజార్, కంఠేశ్వర్‌బైపాస్‌లో ఉన్న వినాయక విగ్రహాల విక్రయకేంద్రాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రాజస్థానీలు తయారు చేసిన గణేశ్ ప్రతిమలు, అలాగే మట్టితో తయారుచేసి మట్టి వినాయకులను కొనుగోలు చేయడంలో మండలపాల నిర్వాహకులు ఆసక్తి చూపుతున్నారు.

ప్రస్తుతం విక్రయకేంద్రాల్లో రూ.2వేల నుంచి రూ.1లక్ష వరకు విలువ చేసే వినాయకుల ప్రతిమలు అందుబాటులో ఉన్నాయి. మండపాల యజమానులు వారివారి స్థాయిని బట్టి వినాయకుల ప్రతిమలను కొనుగోలు చేసుకొని వారి ప్రాంతాలకు తరలిస్తున్నారు.

ఆశాజనకంగా విక్రయాలు



వినాయక చవితిని పురస్కరించుకొని ఈ సంవత్సరం వినాయక విగ్రహాల అమ్మకాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఇప్పటికే దా దాపు వెయ్యి ప్రతిమలు విక్ర యించాం. పెద్ద ప్రతిమలు రూ.4వేల నుంచి రూ.32 వేల వరకు అందుబాటులో ఉన్నాయి.

–బాలాజీ, విక్రయదారుడు

అమ్మకాలపైనే కుటుంబ పోషణ



గణేశ్ ప్రతిమలు అమ్మకాలు ఇంకా ఊపొందుకోలేవు. పండుగకు ఒకరోజు ఉండడంతో భక్తులు, మండపాల నిర్వాహకులు శుక్రవారం కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. చేస్తారని తెలిపారు. గణేశ్ ప్రతిమల అమ్మకాలపైనే కుటుంబ పోషణ ఆధారపడి ఉంది.

–కపిల్‌బాదల్ సింగ్, విక్రయదారుడు





నగరంలో వివిధ రూపాల్లో ఆకట్టుకుంటున్న గణనాథుల ప్రతిమలు



కొనుగోలు చేసిన విగ్రహాన్ని వాహనంలోకి ఎక్కిస్తున్న యువకులు

సంక్షిప్తం

పాఠశాలకు ఉచిత విద్యుత్‌పై హర్షం

నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ఎస్టీయూ, టీపీటీఎఫ్ నేతలు వర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సంఘ ప్రతినిధులు శ్రీకాంత్, ధర్మేందర్, సురేష్, పూజిత నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గురువారం వైద్యులు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యసిబ్బంది రూబీన, రజని, బుజంగరెడ్డి, జ్యోతి, ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు మహాసభను జయప్రదం చేయండి

నిజామాబాద్ రూరల్: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఈనెల 9న జరిగే భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా రైతుమహాసభను విజయవంతం చేయాలని సంఘ్ ముఖ్యకార్యదర్శి కొండెల సాయిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సభలో అన్నదాతలకు సన్మానం, సంఘ్ నూతన కమిటీ ఎన్నిక తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సాహిత్య సెమినార్లు నిర్వహించాలి

నిజామాబాద్‌నాగారం: విద్యార్థులకు అవగాహన కోసం ప్రతి పాఠశాలలో సాహిత్య సెమినార్‌లు నిర్వహించాలని సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్‌లాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సభ్యులు శేఖర్, రాజేందర్ తదితరులున్నారు.

పోగొట్టుకున్న బ్యాగ్ అందజేత

ఖలీల్‌వాడి: హైదరాబాద్ అరబిందో ఫార్మసీ మేనేజర్ శ్రీధర్ రెడ్డి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో క్యాష్‌బ్యాగ్ మరిచిపోయారు. బ్యాగులో రూ.2.20 లక్షల వరకు నగదు ఉండగా ఐజీ ఆదేశాల మేరకు ఆర్‌పీఎఫ్ సీఐ సుబ్బారావు, రైల్వే ఎస్సై సాయిరెడ్డి రైలులో బ్యాగును వెతికి పట్టుకున్నట్లు చెప్పారు. శ్రీధర్‌రెడ్డిని గురువారం నిజామాబాద్ పిలిపించి బ్యాగును అందజేసినట్లు తెలిపారు.

ఇంజినీరింగ్ కాలేజీగా మార్చండి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా మార్చాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి వినతిపత్రం ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, నాగేష్, సలీం, నసీర్, సజన్, నితిన్ ఉన్నారు. అలాగే జిల్లాలో ప్రభుత్వ బీటెక్ కళాశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నేతలు, షబ్బీర్‌అలీకి వినతిపత్రం అందించారు. నాయకులు అఖిల్, రవి, వినయ్ కళ్యాణ్ ఉన్నారు.

రైతులకు రుణాల అందజేత

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం సొసైటీ పరిధిలోని 42 మంది రైతులకు గురువారం గుండారం పీఏసీఎస్ చైర్మన్ దాసరి శ్రీధర్, సీఈవో అనంతలక్ష్మీ రుణాల చెక్కులను అందజేశారు. సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టేబుళ్లు, కుర్చీలు అందజేత

మోపాల్: మండలంలోని మంచిప్ప జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 5 కంప్యూటర్ టేబుళ్లు, కుర్చీలను గురువారం గ్రామస్తుల సహకారంతో అందజేశారు. హెచ్‌ఎం గేమ్‌సింగ్, వీడీసీ అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, ప్రతినిధులు దేవిసింగ్, వెంకట్రాం పాల్గొన్నారు.

హిందూధర్మ పరిరక్షణే ధ్యేయం

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: హిందూధర్మ సంస్కృతీసంప్రదాయాలను కాపాడటమే తన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని తన కార్యాలయంలో గురువారం ధన్‌పాల్ లక్ష్మీబాయి, విఠల్‌గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూరు నగర గణేష్ మండపాలకు ఆయన ఆర్థికసహకారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మండపాల నిర్వాహకులకు ఇబ్బంది కలగకుండా చందా అందజేతకు 10 కౌంటర్లు ఏర్పాటు చేశారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. గతేడాది ఏడు వందల మండపాలకు సహకారం అందించామని తెలిపారు. మండప నిర్వాహకులు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను పూజించాలని సూచించారు. నేడు కూడా ఆర్థిక సహకారం అందించే కార్యక్రమం ఉదయం 11 నుంచి ఒంటిగంట వరకు కొనసాగుతుందన్నారు. ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గణేశ్ చందా అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

ప్రతిపక్షాలవి పసలేని ఆరోపణలు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, పంటల పరిశీలన

సిరికొండ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలతో నష్ట నివారణ చర్యలపై ప్రతిపక్షాలు చేస్తున్నవి పసలేని ఆరోపణలు అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వర్షాలకు కోతకు గురైన రోడ్లను, పంటలను, వంతెనలను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకు పంట నష్టపరిహారం అందిస్తామని, ధ్వంసమైన రోడ్లకు, వంతెనలకు మరమ్మతులు చేపడతామన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ముషీర్‌నగర్ గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాయకులు గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, ముప్ప గంగారెడ్డి, బాకారం రవి, నరేష్, ఎర్రన్న, సంతోష్, సాయన్న, మల్లేష్ యాదవ్, గంగాధర్, నర్సారెడ్డి, హైమద్ హుస్సేన్ పాల్గొన్నారు.



పాకాల వద్ద వర్షాలకు కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి: మండలంలోని రామడుగు ప్రాజెక్ట్, ధర్పల్లి ఊర చెరువును ఎమ్మెల్యే సందర్శించారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామడుగు ప్రాజెక్టు నీటి నిల్వపై నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు.తహసీల్దార్ మాలతి, ఎంపీడీవో బాలకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ వీడీసీ సభ్యులు గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిశారు. కలిగోట్ గ్రామంలో చెరువులు నింపే రామడుగు కుడి కాలువకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేను వారు కోరారు.

సమాచారం..

నేడు ఇంటర్ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సుద్దపల్లి గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ఖాళీ సీట్ల భర్తీకి ఈ నెల 6న (శుక్రవారం) స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నళిని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ లో ఎస్సీ–1, బైపీసీలో ఎస్సీ –1 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థినులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. పూర్తి వివరాలకు మొబైల్ నెంబర్ 9704550266 ను సంప్రదించాలని సూచించారు.

14న ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీలు

నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఈనెల 14,15 తేదీల్లో ఖేలో ఇండియా ఉమెన్స్‌లీగ్ సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృపాకర్‌రెడ్డి, విజయ్‌కాంత్ తెలిపారు. నగరంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీనియర్, జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల బాలికలు, మహిళలు ఖేలో ఇండియా ఐడీ ద్వారా, ఎస్‌ఆర్‌ఎస్‌ఆర్ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవలన్నారు. మరిన్ని వివరాలకు 9912883331ను సంప్రదించాలని వారు సూచించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

తెయూ(డిచ్‌పల్లి)/నిజామాబాద్ రూరల్/నిజామాబాద్‌నాగారం: కోల్‌కతాలో ఇటీవల జరిగిన వైద్యురాలి హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం తెలంగాణ యూనివర్సిటీలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థినులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. నగరంలో న్యూడెమోక్రసీ, పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి గ్రామంలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. నగరంలోని అశోక ఎవెన్యూ అపార్టమెంట్ నివాసులు కొవ్వొత్తులతో సంఘీభావం తెలిపారు.



మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,000	వెండి (కిలో)	86,800
22 క్యారెట్స్	68,268	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	80	120	చామగడ్డ	40	60
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	35 చిన్నకథ(తెలుగు)-10.10
	సరిపోదా శనివారం-12.55,7.15,10.25
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10, 10.35
	35 చిన్నకథ(తెలుగు)-1.30, 4.20
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-12.40,4.10
	35 చిన్నకథ(తెలుగు)- 7.40,10.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	35-చిన్నకథ(తెలుగు)-12.30
	సరిపోతు శనివారం-3.35,10.30
	స్త్రీ-2(హిందీ)-7.10
స్క్రీన్-2	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-10.30,2.15,6.00,9.45
స్క్రీన్-3	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15
	35-చిన్నకథ(తెలుగు)-4.00, 7.05,10.10
స్క్రీన్ -4	స్త్రీ-2(హిందీ)-1.10,4.25,10.15
	స్పీడ్-220(తెలుగు)-7.40
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్ (తెలుగు)
విజయ్	35 చిన్నకథ (తెలుగు)-